క్లుప్తంగా

మహా చండీయాగం విజయవంతం చేయండి



వేములవాడఅర్బన్: వేములవాడలోని రాష్ట్ర కళాకారుల విభాగం అధ్యక్షుడు యెల్ల పోచెట్టి ఆధ్వర్యంలో జూన్ 14, 15 తేదీల్లో నిర్వహించే ఉద్యమకారుల మహాచండీయాగం పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. పోచెట్టి మాట్లాడుతూ ఈ మహా చండీయాగం మనకొండూరు నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలం తాపాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. తిరుమల్‌గౌడ్, బొడ్డు రాములు, హన్మయ్య, లక్ష్మణ్, శంకర్ తదితరులు ఉన్నారు.

ఘనంగా చౌడాలమ్మ జాతర



విప్‌ను సన్మానిస్తున్న యాదవ సంఘం సభ్యులు

కోనరావుపేట: మండలంలోని బావుసాయిపేటలో చౌడాలమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, నాయకులు బైరగోని నందూ, చేపూరి గంగాధర్, గుగులోత్ ప్రకాశ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

మండల, గ్రామ అధ్యక్ష పదవులకు దరఖాస్తులు



బోయినపల్లి: కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మండలకేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవితో పాటు, గ్రామ శాఖల అధ్యక్షుల నియామకానికి గురువారం దరఖాస్తులు స్వీకరించారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అబ్జర్వర్లు ఎంకే. ఫక్రుద్దీన్, చైతన్య క్రిష్టారెడ్డి హాజరై దరఖాస్తులు స్వీకరించారు. కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి 8 మంది దరఖాస్తులు చేసుకున్నారు. కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుల నియామకం కోసం 23 గ్రామాల నుంచి 127 మంది దరఖాస్తులు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, ఏఎంసీ చైర్మెన్ బోయిని ఎల్లేశ్ యాదవ్, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, భీంరెడ్డి మహేశ్‌రెడ్డి, నాయకులు పులి లక్ష్మీపతి, జంగం అంజయ్య, ఏనుగుల కనుకయ్య, సంబ లక్ష్మీరాజం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొడగాని వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



యోగాసనాలు వేస్తున్న శిక్షకులు

ఎల్లారెడ్డిపేట: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా ప్రోగ్రాం అధికారి తిరుపతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని డే కేర్ సెంటర్‌లో గురువారం అనాథ పిల్లలకు ఆయుష్ ఆరోగ్య మందిర్, బొప్పాపూర్‌లో యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. యోగా శిక్షకులు శ్రీకాంత్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

గంగాధర క్షేత్రంలో పూజలు



ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని గంగాధర క్షేత్ర ఆలయంలో గురువారం పూజలు చేశారు. నవచండీ మహాయాగం, శత రుద్రాభిషేకం, పూజలు వేదపండిత బ్రాహ్మణులతో నిర్వహించారు. కార్యక్రమానికి ప్రజలు, హనుమాన్ దీక్షాపరులు హాజరయ్యారు. అనంతరం దామోదర సుబ్రహ్మణ్య అన్న సత్రంలో అన్నదాన నిర్వహించారు. బ్రాహ్మణులు మూగు నాగరాజశర్మ, నాగరాజు, తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. హనుమాన్ జ యంతి సందర్భంగా పలు గ్రామాల్లో హనుమాన్ ఆలయాల్లో పూజలు చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

చందుర్తి: మండలంలోని నర్సింగపూర్ గ్రామానికి చెందిన ఒగ్గు అఖిలకు మంజూరైన రూ.36 వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. ఇక్కడ నాయకులు మరాఠి మల్లిక్, బైరగోని రమేశ్, బండి శ్రావణ్‌కుమార్, యండి ఇస్మాయిల్, ఉప్పుల అంజయ్య, ఉన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి



సిరిసిల్లటౌన్ : సిరిసిల్ల పట్టణంలోని పురాతన హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



గంభీరావుపేట: పూజలు చేస్తున్న భక్తులు

సిరిసిల్లటౌన్/గంభీరావుపేట/రుద్రంగి: జై బోలో హనుమాన్‌కీ.. రామలక్ష్మణ జానకీ.. జై శ్రీరాం.. జైజై శ్రీరాం.. జై హనుమాన్.. జైజై హనుమాన్ అంటూ గురువారం అంజన్న ఆలయాలు మార్మోగాయి. హనుమాన్ పెద్ద జయంతి వేడుకలను సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. హనుమాన్ దీక్షాపరులు, తదితరులు పాల్గొన్నారు. సిరిసిల్ల పట్టణంలోని కంచరవీధి, విద్యానగర్, సుభాష్‌నగర్, గాంధీనగర్, నెహ్రూనగర్, బీవైనగర్, గణేశ్‌నగర్, తారకరామనగర్, పద్మనగర్, వెంకంపేట, సుందరయ్యనగర్, సర్దార్‌నగర్, శివనగర్, శాంతినగర్ తదితర ప్రాంతాల్లోని హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు జలాభిషేకాలు, శాంతిహోమాలు, మహాన్నదానాలు నిర్వహించారు. ఆయా ఆలయాల కమిటీలు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



రుద్రంగి హనుమాన్ ఆలయంలో..

సేంద్రియ ఎరువులపై దృష్టిసారించాలి



మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

చందుర్తి: రైతులు రసాయనిక ఎరువులకు బదులు సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టిసారించాలని బాబు జగ్జీవన్ రామ్ కళాశాల శాస్త్రవేత్తలు కనుక దుర్గ, భవ్యశ్రీ అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేతలు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త భవ్యశ్రీ మాట్లాడుతూ... పంటలకు మోతాదుకు మించి యూరియా చల్ల వద్దన్నారు. అధిక దిగుబడుల కోసం రైతుల అవసరానికి మించి రసాయనాలను వాడుతున్నారని , దాని ప్రభావం భూసారం, రైతుల ఆరోగ్యంపై పడుతుందన్నారు. రైతులు దుకాణాల్లో ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు కొనుగోలు చేసేటప్పుడు రశీదు తీసుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాన్ని అవలంబిస్తే అధికబడులు సాధించవచ్చన్నారు. అనంతరం జీలుగ బస్తాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ రామారావు, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, హార్టికల్చర్ అధికారి లోకేశ్, ఏఈవోలు యోగాశ్వర్, ప్రవీణ్, రమంయ, శిరీష, శారద, కళాశాల విద్యార్థులు ఆశీష్, శిరీషా, రైతులు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం తనిఖీ



చందుర్తి పరీక్షా కేంద్రం వద్ద పోలీసుల బందోబస్తు

చందుర్తి : ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు గురువారం ప్రారంభం కాగా మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పకడ్బందీ ఏర్పాటు చేశారు. గురువారం పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి 144 సెక్షన్‌ను అమలు చేశారు. మొదటిరోజు తెలుగు, సంస్కృత పరీక్షలు నిర్వహించగా ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 77 మంది హాజరుకావాల్సి ఉండగా, ఇద్దరు గైర్హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 17మందికి 17 మంది హాజరైనట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ అధికారి మాద్గుల కృష్ణాకర్, డిపార్ట్‌మెంటల్ అధికారి మహేందర్ తెలిపారు. పోలీసు బందోబస్తును చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం



మాట్లాడుతున్న మునిగెల రాజు

తంగళ్లపల్లి: రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు అన్నారు. గురువారం మండలంలోని సారంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పట్టాలు అందజేసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. ఇంటి నిర్మాణంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తారని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్‌రూమ్‌ల పేరిట దోపిడీకి పాల్పడ్డారని, ప్రజా ప్రభుత్వంలో అలాంటి వాటికి తావులేదన్నారు. కార్యక్రమంలో మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ల భరత్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ గుగ్గిళ్ల రాములు, పంచాయతీ కార్యదర్శి హనీఫ్, నాయకులు శ్రీనివాస్, కిషన్, దేవదాస్, బాలరాజు, అంజయ్య, పురుషోత్తం, గ్రామస్తులు పాల్గొన్నారు.

కిరాణా దుకాణంలో చోరీ



డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్న పోలీసులు

కోనరావుపేట: మండలకేంద్రంలోని ఓ కిరాణా షాపులో చోరీ జరిగింది. మండలంలోని మరిమడ్ల గ్రామానికి చెందిన పుల్కం జలేందర్ కోనరావుపేట మండలకేంద్రంలో కిరాణం దుకాణం నిర్వహిస్తున్నాడు. రోజూ మాదిరిగానే బుధవారం రాత్రి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. గురువారం ఉదయం వచ్చే సరికి దుకాణం తాళం పగులగొట్టి ఉంది. పోలీసులకు ఫిర్యాదు చేయగా డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. రూ.40వేల విలువైన సిగరెట్ ప్యాకెట్లు, రూ.10వేల నగదు ఎత్తుకెళ్లినట్లు ఎస్సై ప్రశాంత్‌రెడ్డి విచారణ చేపట్టారు.

ఘనంగా రాజరాజేశ్వరస్వామి కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న పండితులు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శ్రీ షిరిడీ సాయి బాబా, శ్రీ రాజరాజేశ్వరస్వామి, ఆంజనేయస్వామి, అయ్యప్పస్వామి ఆలయాల వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ రాజరాజేశ్వరస్వామి కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్థాపితా దేవతహవనం, అభిషేకాలు, అయ్యప్ప పడిపూజ, మూల మంత్ర హవనం, పూర్ణహుతి కార్యక్రమాలు జరిగాయి. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొమ్మకంటి భాస్కర్, బుస్స గంగాధర్, గంప మౌళి, బొమ్మకంటి రాజేశం, బచ్చు శ్రీనివాస్, అల్లాడి మురళి, రాజు, పండితులు గుండయ్య శర్మ, యాదగిరిశర్మ, మహిళలు పాల్గొన్నారు.

సూర్యాస్తమయాన కనువిందు..



గంభీరావుపేట: ఎత్తైన తాటి చెట్లు.. నల్లని కారుమబ్బుల్లో అస్తమిస్తున్న సూరీడు.. ఈ ప్రకృతి సుందర దృశ్యం గంభీరావుపేట మండలం గోరింటాలలో గురువారం కనిపించింది. అందాల కనువిందు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంది.

జీలుగ విత్తనాల కోసం క్యూ



గంభీరావుపేట: ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ జీలుగ విత్తనాల కోసం రైతులు బారులుతీరారు. జీలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని గంభీరావుపేటలో గురువారం ప్రారంభించారు. మండలంలోని రైతులు భారీగా విత్తనాల కోసం పట్టాదారు పాసు పుస్తకాలు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో తరలివచ్చారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో జీలుగ విత్తనాల పంపిణీ జరిగింది.

ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తిచేయాలి



ఎల్లారెడ్డిపేట: మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమకు మంజూరైన ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో సత్తయ్య అన్నారు. మండలకేంద్రంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి ఇబ్బందులున్నా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఇసుక, ఇతర సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, నాయకులు గంట బుచ్చాగౌడ్, రవీందర్‌రెడ్డి, చెన్ని బాబు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, లబ్ధిదారులు , తదితరులు పాల్గొన్నారు.

ఏక్తాయాత్రకు తరలిన బీజేపీ నాయకులు

గంభీరావుపేట/చందుర్తి/ముస్తాబాద్/ఇల్లంతకుంట: కరీంనగర్‌లో నిర్వహించ తలపెట్టిన హిందూ ఏక్తాయాత్రకు సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలోని ఆయా మండలాలనుంచి బీజేపీ నాయకులు గురువారం పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో బీజేపీ నాయకలు తదితరులు పాల్గొన్నారు.



చందుర్తి : ఏక్తాయాత్రకు తరలివెళ్తున్న చందుర్తి బీజేపీ శ్రేణులు



ఇల్లంతకుంట: ఏక్తాయాత్రకు తరలివెళ్తున్న నాయకులు

• ఇంటింటా అవగాహన

వేములవాడరూరల్: గ్రామాల్లో పారిశుధ్యంపై చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం కొనసాగుతుంది. వేములవాడ రూరల్ హన్మాజీపేటతో పాటు తదితర గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, సూపర్‌వైజర్లు ఇంటింటా తిరుగుతూ అవగాహన కల్పించారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా తదితర వ్యాధులపై ప్రజలకు వివరించారు.

• నూతన కార్యవర్గం

తంగళ్లపల్లి: మండలంలోని ఇందిరమ్మ కాలనీలో కేటీఆర్ సేన నూతన కార్యవర్గాన్ని మండల అధ్యక్షుడు నందగిరి భాస్కర్ గౌడ్ గురువారం నియమించారు. గ్రామ అధ్యక్షుడిగా వేముల నరేశ్, ఉపాధ్యక్షుడిగా గడ్డం కిరణ్, ప్రధాన కార్యదర్శిగా వేముల కిషన్, కార్యదర్శిగా సామల ప్రశాంత్, సలహదారుగా వేముల వెంకటేశ్, కోశాధికారిగా గోవిందు నాగయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా మేర్గు తిరుపతిని ఎన్నుకున్నారు. అనంతరం కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన మేర్గు శేఖర్‌ను కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

• ఘనంగా హోమం

రుద్రంగి: మండలంలోని దెగావత్ తండాలో శ్రీశ్రీశ్రీ జగదాంబ మాత, సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా జరుగుతున్న వేడుకల్లో గురువారం హోమం కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం విగ్రహ, శిఖర ప్రాణప్రతిష్ఠ, ప్రత్యేక పూజలు, మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని బీరప్ప ఆలయ సమీపంలోని డయ్యింగ్ ఫ్యాక్టరీతో కాలుష్యం ఏర్పడుతోంది. పొగగొట్టం నుంచి నల్లని బూడిద పంటపొలాల్లో వెదజల్లడంతోపాటు ఇళ్లపై పడుతోంది. వాయు కాలుష్యంతో గ్రామస్తులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అధికారులు దృష్టిసారించి చర్యలు తీసుకోవాలి.

–ఎగుర్ల ప్రశాంత్, తంగళ్లపల్లి

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
తహసీల్దార్ జయంత్‌కుమార్, ఫోన్ నెం: 8499089888

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

జీలుగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి



రుద్రంగి : జీలుగ విత్తనాల పంపిణీని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్, ఏవో

తంగళ్లపల్లి: ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై అందిస్తున్న జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని తేజ శ్రీ గ్రామైక్య సంఘంలో రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేశారు. ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, మండల వ్యవసాయ అధికారి సందీప్, ఏపీఎం చంద్రయ్య, అధికారులు పాల్గొన్నారు.

రుద్రంగి: ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ జీలుగు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఏవో ప్రియదర్శిని కోరారు. గురువారం సబ్సిడీ జీలుగ విత్తనాల పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. వ్యవసాయ అధికారి ప్రియదర్శిని రైతులు పాల్గొన్నారు.

విమర్శలు మాని.. అభివృద్ధికి సహకరించండి



మాట్లాడుతున్న దొమ్మాటి నర్సయ్య

ఎల్లారెడ్డిపేట: బీఆర్‌ఎస్ నాయకులు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య కోరారు. ఎల్లారెడ్డిపేటలో గురువారం విలేకరులతో మాట్లాడారు. గత పదేళ్లుగా జరగని అభివృద్ధి.. ఈ 16 నెలల్లోనే జరిగిందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చే కార్యక్రమంలో కేకే మహేందర్‌రెడ్డి పాల్గొంటే మీకేమీ ఇబ్బంది అని ప్రశ్నించారు. అధికారులు పిలిచినా మాజీ మంత్రి కేటీఆర్ రారని.. మహేందర్‌రెడ్డి వచ్చి అభివృద్ధి పనులు చేస్తుంటే ఎందుకు విమర్శలు అని ప్రశ్నించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి గిరిధర్‌రెడ్డి, గంట బుచ్చగౌడ్, చెన్ని బాబు, బండారి బాల్‌రెడ్డి, నందికిషన్ పాల్గొన్నారు.

భాగ్యరెడ్డికి నివాళి



సిరిసిల్ల క్రైం : భాగ్యరెడ్డి వర్మ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎస్పీ మహేశ్ బీ గీతే, తదితరులు

సిరిసిల్ల క్రైం: దళిత వైతాళికులు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ జయంతిని జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి ఎస్పీ మహేష్ బీ.గితే నివాళి అర్పించారు. అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ, ఆర్ఐ యాదగిరి, ఆర్‌ఎస్ఐ జునైద్, కార్యాలయా సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: గర్జనపల్లిలో భాగ్యరెడ్డి వర్మ జయంతిని బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: దళితోద్యమ స్ఫూర్తి ప్రదాత భాగ్యరెడ్డి వర్మ జయంతిని గంభీరావుపేట మండలకేంద్రంలో నిర్వహించారు. తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేంద్ర, నాయకులు ధనరాజ్, రాంచంద్రం, దోసల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వం.. శ్రీనివాసుడి కల్యాణం



సిరిసిల్లటౌన్: శ్రీశాల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం శ్రీవారి జీర్ణోద్ధరణారధ్య సప్తమ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఉదయం ఆలయంలో శ్రీవారికి ఆరాధన, నవకలశ స్నపన తిరుమంజనం, అగ్ని ప్రతిష్ఠ, మూల మంత్ర, మూర్తి మంత్ర హోమాలు, పూర్ణాహుతి, విశిష్ట వస్త్ర, పుష్పమాలికా అలంకరణలు, సహస్ర నామ పుష్పార్చన, బాలబోగం నివేదన జరిగాయి. ఉదయం 11.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సహిత శ్రీనివాసుడి కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. అనంతరం మహాన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో మారుతిరావు, ఆలయ మాజీ చైర్మన్లు ఉప్పుల విఠల్‌రెడ్డి, చేపూరి నాగరాజు, అర్చక స్వాములు మాడంరాజు కృష్ణమాచార్యులు, వర్ధనాచార్యులు, ఏఈవోలు రవీందర్, లక్ష్మణ్,, నాగరాజు, సాయి, రమేశ్, పాల్గొన్నారు.

మకరతోరణం బహూకరణ

ఇల్లంతకుంట: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భక్తుడు ఎర్రోజు వెంకటేశ్వర్లు పొటిమీది ఆంజనేయ స్వామికి రూ.25వేల విలువైన మకరతోరణాన్ని బహూకరించారు. కార్యక్రమంలో హనుమాన్ మాలధారులు, ప్రజలు, తదిత రులు పాల్గొన్నారు.